# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

బుధవారం 29 నవంబర్ 2023 8 పేజీలు


## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపులతో ఓటు వేయవచ్చు**
**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మంగళవారం తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, (మిగతా 2లో)

# ముగిసిన ప్రచారం...
# ప్రలోభాలకు రంగం సిద్ధం

## – ఏరులై పారనున్న మద్యం






**సూర్య జగిత్యాల**

ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారానికి తెర పడింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి ఆయా పార్టీల ప్రచార రథాలు వాడవాడలా తిరుగుతూ చేసిన ప్రచారం ఈసీ నిబంధనలతో ఆగిపోయింది. వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు గడపగడపకు, ఇంటింటికి చేసిన ప్రచారాలు, కార్నర్ మీటింగ్లు, రోడ్ షోలు ఆగిపోయాయి. ఇక సైలెంట్ గా చేసే ప్రచారానికి ఆయా పార్టీల నాయకులు తెర లేపారు. వివిధ పార్టీల అభ్యర్థులు ఒక్కో బూత్ కు ఒక్కొక్కరికి బాధ్యతలు అప్పగించగా వారు ఓటర్లను బుజ్జగించే ప్రయత్నంలో బిజీగా ఉన్నారు.

2 లో..

## కౌంటింగ్ ప్రక్రియలో
# సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో బాగంగా పొలింగ్ ప్రక్రియను ముగించుకొన్న అనంతరం చేపట్టనున్న కౌంటింగ్ లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానమని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియలో కళ్లు, చెవుల వంటి వారని, ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటు, మన సొంత పనిని ఎంత విధేయతతో చేస్తామో అదే విధంగా ఎన్నికల విధులను కూడా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం ఆంజనేయులు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి. సదానందం, ఇతర అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో
# పెరిగిన ఓటరు చైతన్యం

**పెరుగుతున్న పోలింగ్ శాతం**

**సూర్య, హుజురాబాద్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చైతన్యం బాగా కలిగిన నియోజకవర్గం లో హుజురాబాద్ ఒకటి, ఈ నియోజకవర్గంలో జరుగుతున్న పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే ఓటరు చైతన్యం పెరిగిందని చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లాలోని మొత్తం 13 శాసనసభ నియోజకవర్గాల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది గత ఐదు సార్లు జరిగిన ఎన్నికల పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే ప్రతి ఏడాది పోలింగ్ శాతం పెరుగుతూ ఓటరు చైతన్యాన్ని తెలుపుతుంది హుజురాబాద్ మొదటి నుండి ఉద్యమాలకు పోరాటాలకు పురిటి గడ్డగా పేర్కొంటారు 2021 లో జరిగిన ఉప ఎన్నికల్లో మొత్తం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య రెండు లక్షల 36,430 ఉండగా అందులో పురుషులు (మిగతా 2లో)



# ముగిసిన ప్రచారం.. ప్రలోభాలకు రంగం సిద్ధం

**సూర్య జగిత్యాల**

ఎన్నికలకు ఇంకా ఒక్కరోజే సమయం ఉండడంతో ఎలాగైనా తమ నాయకుడిని గెలిపించుకోవాలని తాపత్రయంతో ప్రలోభాలకు రంగం సిద్ధమైంది. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మొట్టమొదటి అస్త్రం అయినా మద్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా గ్రామాల్లో నిలువ చేసినట్లు తెలిసింది. డబ్బులు పంచడానికి కూడా కొందరు అభ్యర్థులు సిద్ధపడినట్టు సమాచారం. గడచిన పది రోజుల నుండి నాయకులు ఆత్మీయ సమ్మేళనాల పేరుతో వివిధ కుల సంఘాలకు దావతులు ఏర్పాటు చేశారు. వివిధ వ్యాపార వాణిజ్య సంఘాలను గ్రూపులుగా విభజించి ప్రత్యేకంగా విందులు ఏర్పాటు కొనసాగుతుంది. ప్రజలతో ఎక్కువగా సంబంధాలు ఉండే బీడీ కమిషన్ ఏజెంట్లు, జీవిత బీమా ఏజెంట్లు, గ్రామీణ వైద్యులు, చేతివృత్తుల వారు, దినసరి కూలీలు, ఆటో యూనియన్లు, కార్మిక సంఘాలు, ప్రైవేటు ఉద్యోగులు, చిరు వ్యాపారులు, కుల సంఘాలు, వివిధ సంఘాల సభ్యులను ప్రసన్నం చేసుకోవడం కోసం ఆయా పార్టీల అభ్యర్థులు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ముగ్గురి మధ్య తీవ్ర పోటీ నెలకొనగా ఎలాగైనా తమ నాయకుడిని గెలిపించుకోవాలని ద్వితీయ శ్రేణి నాయకులు తమకున్న ఒకరోజు విలువైన సమయాన్ని వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో మద్యం నిలువలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. తమకు అంతగా అనుకూలంగా లేని ప్రాంతాలను సెలెక్ట్ చేసుకుని గ్రామాల్లో ముఖ్య నాయకులు అక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి విందుల ఏర్పాట్లు, మద్యం పంపిణీ, డబ్బుల పంపిణీ కూడా రంగం సిద్ధం చేసుకున్నట్లు వినికిడి. నియోజకవర్గంలో రాయికల్, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్, బీర్పూర్, సారంగాపూర్ మండలాలు ఉండగా అభ్యర్థులు తమ బల బలాలు బేరీజు వేసుకుని తమకు వ్యతిరేకంగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అక్కడి ఓటర్లను ఎలాగైనా బుజ్జగించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అభ్యర్థుల ప్రలోబాలకు ఎంతమేరకు ఫలితం ఉంటుందో డిసెంబర్ 3 ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యేవరకు వేచి చూడాల్సి ఉంది.

# బండి సంజయ్ గెలిస్తే సీఎం

**- సంజయ్ యుద్ధ వీరుడు అండగా మోదీ ఉన్నడు - రాష్ట్ర ప్రజలకు మంద క్రిష్ణ మాదిగ పిలుపు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఆద్యుడు మంద క్రిష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లో బండి సంజయ్‌ను గెలిపిస్తే ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కనీసం లక్ష మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గడగడ లాడించిన బండి సంజయ్ ఈ యుద్ధంలో సైన్యాధిపతిగా ముందు ఒడి పోరాటాన్ని నడిపించారని కొనియ్యాడారు. బండి సంజయ్ కు ప్రధాని మోదీ అండ ఉందని, ప్రజల మనిషిగా ఉన్న బండి సంజయ్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతోపాటు ఓసీ వర్గాలకు కూడా ఉందని కోరారు. ఎన్నికల ప్రచారానికి ఆఖరి రోజైన నేడు ఉదయం కిసాన్ నగర్ లోని మైత్రి కన్వెన్షన్ నుండి బీజేపీ శ్రేణులు మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఊహించని రీతిలో యువకులు, మహిళలు సైతం స్వచ్ఛందంగా బైక్ ర్యాలీలో పాల్గొని బండి సంజయ్ కు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన బైక్ ర్యాలీ ప్రారంభంలో బండి సంజయ్, రిటైర్డ్ డీజీ క్రిష్ణప్రసాద్ లతో కలిసి మంద క్రిష్ణ మాదిగ మాట్లాడుతూ బండి సంజయ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా. ఈసారి చారిత్రాత్మక సందర్భాలున్నాయి. బీసీని సీఎం చేస్తున్నట్లు బీజేపీ ప్రకటించినందున బలహీనవర్గాల సీఎం గా బండి సంజయ్ కాబోతున్నరు. తెలంగాణలో 50 శాతానికిపైగా ఎస్సీ, 18 శాతం ఎస్సీలున్నారు. ప్రధానమంత్రి బీసీ. తెలంగాణలో ఇప్పటి వరకు బీసీ సీఎం కాలేదు.. ఆ అపూర్వ అవకాశం



వచ్చింది. జనాభాలో 1, 2 శాతం జనాభా కూడా లేనివాళ్లే 75 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా పనిచేశారు%ొా%కానీ 50 శాతానికిపైగా ఉన్న బీసీల్లో ఒక్కరిని కూడా సీఎం చేయలేదు%ొా% దీనినిబట్టి కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్, వైసీపీ సహా అధికారం చెలాయించిన పార్టీలన్నీ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసినట్లే అని అన్నారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కు అత్యధిక మెజారిటీ ఇవ్వాలి. అన్న ఎమ్మెల్యేగా చూడొద్దు%ొా% భావి ముఖ్యమంత్రిగా చూడండని అన్నారు. మేం ఎస్సీ వర్గకరణ కోసం 3 దశాబ్దాలుగా మేం పోరాటం చేస్తున్నం. సమస్యను పరిష్కరించాల్సిన సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను, సోనియాగాంధీని, రాహుల్ గాంధీని కూడా కలిశాను%ొా%వర్గీకరణ చేస్తామంటే వారితో వేదిక కూడా పంచుకున్నా%ొా% కానీ చేయలేదు%ొా%కాంగ్రెస్ తప్పులు చేసింది. అధికారంలో ఉన్నప్పుడు వర్గీకరణ చేయలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కనీసం లేఖ కూడా రాయలేదు. అట్లాంటి పార్టీకి ఓటేయాల్సిన ఖర్మ మాదిగలకు పట్టలేదని అన్నారు. బీఆర్ఎస్ ను చిత్తుచిత్తుగా ఓడించాలి. ఎందుకంటే తెలంగాణ తొలి సీఎం దళిత వ్యక్తి అవుతారని చెప్పి దారుణంగా మోసం చేశారు. దళితులకు 3 ఎకరాలు పంపిణీ చేస్తానని మాట తప్పారు.. మాదిగలను తీసుకెళ్లి రెండ్రోజుల్లో ఎస్సీ వర్గకరణ చేయిస్తానని 2017లో చెప్పిన కేసీఆర్%ొా% పూర్తిగా మాట తప్పారు.. దీనిపై నిలదీసి ఆందోళన చేస్తే నన్ను నెలరోజులపాటు జైల్లో పెట్టారు%ొా% ఆ తరువాత బెయిల్ పై బయటకు వచ్చిన తరువాత కూడా పోలీసులను ఇంటికి పంపి.. మళ్లీ అరెస్ట్ చేయించారు.. ఒకనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ కు నిమ్మరసం ఇచ్చిన వ్యక్తిని. కానీ క్రుతజతలేని వ్యక్తి. అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా మంద క్రిష్ణను నిర్ధిద్వంగా అణిచివేస్తామని కేసీఆర్ మాట్లాడారు. మమ్ముల్ని అణిచివేస్తానన్న కేసీఆర్ కు మేం ఎందుకు ఓటేయాలి%ొా%? మాదిగ జాతి ఉపకులాల బిడ్డలారా%ొా% కేసీఆర్ మనల్ని మోసం చేశారు. కాంగ్రెస్ కూడా దారుణంగా మోసం చేసింది. అట్లాంటి పార్టీలకు ఓట్లేసి మరింత అణిచివేతకు గురి కావాలా? అందుకే కాంగెస్ కు చేయి లేకుండా చేయండి. కారుకు 4 టైర్లను పూర్తిగా పంక్చర్ చేయండి అని అన్నారు.

ఇక్కడ మనం బండి సంజయ్ ను గెలిపించుకోవాలి. ఇప్పటి వరకు ఓసీలే రాజ్యమేలుతున్నారు.. అందుకే ఓసీలారా%ొా% మొదటిసారి బీసీలకు అవకాశం రాబోతోంది%ొా%కాబట్టి బండి సంజయ్ కు మీరంతా ఓటేసి లక్ష మెజారిటీతో గెలిపిస్తే అధికారంలో ఎక్కడ కూర్చోవాలో అక్కడ కూర్చుంటారనీ అన్నారు.

# హుజూరాబాద్ లో పెరిగిన ఓటరు చైతన్యం

*(మొదటి పేజీ తరువాయి)*

1,17,552 మహిళలు 1,18,716 ఎన్నారైల సంఖ్య 14 సర్వీస్ ఓట్లు 147 ట్రాన్స్ జెండర్లు ఒక్కరు ఉండగా పోలింగ్ శాతం 86.92 గా నమోదయింది అంటే రెండు లక్షల 36వేల 430 ఓట్ల కు గాను 2,06,013 ఓట్లు పోలయ్యాయి. హుజురాబాద్ నియోజకవర్గం లో 2018 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 2,09,224 ఉండగా 1,76 675 ఓట్లు పోలింగ్ జరగగా మొత్తం 84.40% పోలింగ్ జరిగింది 2014లో హుజురాబాద్ లో 1,67, 201 ఓట్లు పోలింగ్ జరగగా పోలింగ్ శాతం 77.32 గా నమోదయింది 2010 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో 1,43, 122 ఓట్లు పోలవ్వగా ఇది మొత్తం ఓట్లలో 70.73% గా నమోదయింది అదే 2009లో జరిగిన ఎన్నికల్లో మొత్తం ఓట్లలో ఒక లక్ష 46 వేల 178 ఓట్లు పోలవగా 71 64 పోలింగ్ శాతంగా నమోదయింది. 2009 నుండి 2021 వరకు జరిగిన వివిధ ఎన్నికల్లో పోలింగ్ శాతం 71 నుండి 86 శాతానికి పెరిగింది దీనిని బట్టి చూస్తే హుజురాబాద్ నియోజకవర్గపు ఓటర్లలో పోలింగ్ పట్ల ఆసక్తి చైతన్యం పెరిగిందని రికార్డులు చెబుతున్నాయి. కాగా 2023లో జరిగే సాధారణ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో ఇప్పటివరకు 2,44,514 ఓటర్ల సంఖ్యగా నమోదు అయ్యింది ఇందులో పురుషులు సంఖ్య 1,19,676 మహిళల సంఖ్య 1,24,833 ఉన్నాయి ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ఈసారి అభ్యర్థుల మధ్య పోటాపోటీగా ఉండడంతో పోలింగ్ శాతం మరింత ఎక్కువగా నమోదయ్య అవకాశం కనబడుతుంది

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు నవంబర్ 30న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని తెలిపారు.

# ఓటమి భయంతోనే రైతుబంధును ఆపిండ్లు

**- విజయశాంతి వస్తే తప్ప గెలువననే భయంలో ఉన్నారు**

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

**సూర్య మంథని రూరల్**

అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే రైతుబంధును అపిండ్లని, బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌కు రైతులు అండగా నిలుస్తున్నారని ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధును నిలిపివేయించారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనాడు పంటలు సాగు చేసే రైతుల అవసరాలకు ఉపయోగపడే రైతుబంధును ఆపివేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు, రైతులు గమనించాలన్నారు. రైతుబంధు ఆపిన కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణలు చెప్పి తప్పు చేశామని ఒప్పుకోవలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను విస్మరిస్తూన్న కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ నుంచి గల్లీ వరకు ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, ఏనాడు ప్రజల గురించి ఆలోచన చేయని పార్టీ కాంగ్రెస్ అని ఆయన విమర్శించారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా చెప్పుకునే మంథని కాంగ్రెస్ అభ్యర్థి ఈనాడు ఒకరి కాళ్ల కింద ఫోటో పెట్టుకునే స్థాయికి దిగజారిపో యారని, మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఓటమిని అంగీకరించినట్లేనని బావించవచ్చ న్నారు. ఎన్నికలకు ముందు ఒక పార్టీ, ఎన్నికల తర్వాత ఒక పార్టీ మారీ తన గోల్ ఏంటో తెలియని విజయశాంతి మంథనికి వస్తే తప్ప తాను గెలువననే భయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. మంథనిలో బారీ మీటింగ్ పెట్టి పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారని, ఆ ఖర్చుకు అయ్యే పైసలను ప్రజలను ఇస్తే బాగుండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక్కడినాయకులకు ప్రజలు అవసరం లేదు కానీ వాళ్ల ఓట్లు మాత్రమే కావాలని ఆయన దుయ్యబట్టారు. ఈనాడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టో ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మడం లేదని, జగిత్యాలతో జీవన్‌రెడ్డి బాండ్ పేపర్ల మీద సంతకాలు పెడుతున్నారని, ఇక్కడి అభ్యర్థి ప్రజలను నమ్మించేలా ఏం చేస్తారోనని ఆయన ప్రశ్నించారు. ఓటమి భయంతో రైతుబంధును ఆపారే కానీ కరెంటు, నీళ్లను ఆపగలుగుతారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అభ్యర్థిపై సమగ్రంగా ఆలోచన చేయాలని, కాంగ్రెస పార్టీని రైతులు ఎక్కడికక్కడ కట్టడి చేసి మీ బిడ్డగా తనను ఆదరించి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలువాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్ సర్పంచ్ మిట్ట సత్యనారాయణ టిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్ ఏ గోల శంకర్ గౌడ్ ఎమ్మెస్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు



# 8వ డివిజన్ లో మోడీ జీ నమస్కార సందేశం

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతదేశ ప్రధాని మోడీజీ నమస్కార సందేశాన్ని ఎనిమిదవ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర చేపట్టారు. కరీంనగర్లో జరిగిన సకల జనుల విజయసంకల్ప సభ సందర్భంగా ప్రధాని ప్రతి ఇంటికి వెళ్లి మోడీజీ నమస్కారం చెప్పారం టూ బిజెపి శ్రేణులు ప్రతి గడపకు వెళ్లి కలవాలని సూచించారు. ప్రధాని మోదీ సూచన పిలుపు మేరకు జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర శ్రీ వెంకటేశ్వర కాలనీ పలువాడల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రధాని మోదీ నమస్కారాన్ని తెలియజేశారు.. అలాగే మానకొండూరు బిజెపి అసెంబ్లీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ కోసం నమూ నా బ్యాలెట్ తో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజలను, ధర్మాన్ని నమ్ముకుందని, కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు డబ్బు మద్యంతో అధర్మాన్ని నమ్ముకుని జరగబోయే ఎన్నికల కోసం సిద్ధమ య్యా యన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ తప్పుడు హామీలతో అధికారం కోసం పాకులా డుతుందనీ, కాంగ్రెస్ పార్టీకి 50 సంవత్స రాల అధికారం ఇస్తే అవినీతి తప్ప సామా న్యులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు , హామీలు నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ హామీలు, పథకాలను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం బిజెపి ఆలోచన చేస్తుందన్నారు. బీసీము ఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ, మేనిఫెస్టోలోని ప్రాధాన్యత అంశాలు అన్ని వర్గాల ప్రజానీకా నికిమేలుచేసే లాంటివన్నారు. లక్షల కోట్ల అప్పుల కుప్పగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది ,సుపరిపాలన, అభివృద్ధి దిశగా నడిపించే శక్తి కేవలం బిజెపికి ఉందనన్నారు. జరగబోయే ఎన్నికల్లో కమలం వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక బిజెపి యువనా యకులు జంగపల్లి వినయ్, చిందం అంజి, కొత్తూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను కొనసాగించాలి



**- గెల్లు శ్రీనివాస్ యాదవ్**

**సూర్య, హుజురాబాద్**

సామాజిక సమానతలను తగ్గించేందుకు మహాత్మ జ్యోతి బాపూలే కృషి చేశారని, ఆయన ఆశయాలను నేటి నాయకులు కొనసాగించాలని రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని హాస్పిటల్ ఏరియా లో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే సమాజంలోని అన్ని వర్గాలు బాగుపడాలనే ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపట్టారని, సామాజిక సమానతలను ఆయన గట్టిగా వ్యతిరేకించారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, కాలీద్ హుస్సేన్, చింత శ్రీనివాస్, బత్తుల సమ్మయ్య, ఎండి. ఇమ్రాన్, ధనవర్ష రాజు, వేల్పుల రత్నం, ఎర్రబోజు నారాయణ, మైఖేల్, రాజేందర్, డాక్టర్ శేఖర్, బుర్ర కుమార్, జమదగ్ని, ఆలీం, కొలిపాక సమ్మయ్య, ఇప్పలపల్లి చందు, ఎస్కే జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను అతిక్రమించరాదు

**సూర్య, హుజురాబాద్**



ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనలు అతిక్రమించరాదని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దిగజారుడు రాజకీయాలు సరికావని, గత ఉప ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, నేటి ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డిలు సాదుకుంటారా.... సంపుకుంటారా.... అని అనడం సరికాదని అన్నారు. ప్రజలను మోసం చేసి గెలవడం సరైంది కాదని, ప్రజల మద్దతు పొంది ఎన్నికల్లో గెలవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, వీణవంక మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ లో నియోజకవర్గంలో పటిష్టమైన భద్రత

**- ఏసీపీ జీవన్ రెడ్డి**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏసీపి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 305 పోలింగ్ స్టేషన్ లు 169 లొకేషన్ లో ఉన్నాయని తెలిపారు వీటిలో 67సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఆ స్టేషన్ల పరిధిలో బిఎస్ఎఫ్ పోలీస్ బలగాలు ఉంటాయన్నారు. మిగతా నార్మల్ పోలింగ్ స్టేషన్ల పరిధిలో కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల కోసం 600మంది పోలీసు సిబ్బందిని నియమించామని, బుధవారం ఉదయం ఈవీఎంలతో పాటు పోలీస్ ఎస్కార్ట్ పోలింగ్ స్టేషన్ల వద్దకు వెళ్తాయని, పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవిఎమ్ లను తిరిగి డిపాజిట్ చేసే వరకు ఎస్కార్ట్ ఉంటుందన్నారు. చెక్ పోస్టులు యధావిధిగా కొనసాగుతాయని, ఇప్పటివరకు 40లక్షల నగదు సీజ్, 60లిక్కర్ కేసులు, 40వైలెన్స్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ రోజు ఐదు గంటలకు ఎనికల ప్రచారం ముగియనుందని, ఎవరైనా 5గంటల తర్వాత ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు....

## ప్రణవ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల ప్రణవ్ కు మద్దతుగా వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గిరవేన సాయిలు, కోమల్ రెడ్డి, శీలం లింగారెడ్డి, కొండాల్ రెడ్డి, యూత్ నాయకులు శీలం సురేందర్ రెడ్డి, ఉయ్యాల సంపత్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రసమయి బాలకిషన్ కే తమ సంపూర్ణ మద్దతు

**- అంబేద్కర్ సంఘం నాయకులు**

**సూర్య /తిమ్మాపూర్ కరీంనగర్ ప్రతినిధి**

బిఆర్ఎస్ మానకొండూరు అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అంబేద్కర్ సంఘం నాయకులు స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మండల అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మానకొండూరు నియోజకవర్గంలో దళితుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అంతేకాకుండా దళితుల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తూ,వారి అభ్యున్నతికి పాటుపడుతూన్నారు.ఇటీవలే తిమ్మాపూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ గారు నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అమలు చేస్తానని ప్రకటించిన సందర్భంగా దళితుల బాగు కొరకు మంచి అవకాశాన్ని సీఎం కెసిఆర్ చే ప్రకటింపజేసిన ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, మనందరం ఇట్టి విషయాన్ని తలుచుకొని కారు గుర్తుకు మరో సారి ఓటు వేసి రసమయి బాలకిషన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతే కాకుండా అంబేద్కర్ సంఘ భవనాల నిర్మాణానికి, మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు రసమయి బాలకిషన్ ఎనలేని కృషి చేస్తూ నియోజవర్గంలోని గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆశయాలకు, వారి అభ్యున్నతికి అనుగుణంగా దళితులకు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం సీనియర్ నాయకులు బోయిని కొంరయ్య,మాతంగి లక్ష్మణ్,వంతడుపుల సంపత్, పారునంది జలపతి,సంగుపట్ల మల్లేషం,గంగిపల్లి సంపత్,కోయడ మురళి,బొర్రా రవీందర్, నగునూరి బాపు, వంశీ,కవ్వంపల్లి పద్మ, తటిపెల్లి చంద్రమౌళి, శనివారపు యాదగిరి,కవ్వంపల్లి రాజయ్య, కుంభాల లత,రోడ్డ రమేష్, శ్రీనివాస్,కనకం రాములు,కన్నం నర్సయ్య,తూర్పాటి అజయ్, కిన్నెర బాలస్వామి, గూడ తిరుపతి,తాళ్లపెల్లి నందకిషోర్,తాటిపెల్లి సంపత్,సతీష్, బెజ్జంకి సంపత్,అసంపెల్లి అశోక్,కొమ్ము సంపత్,సముద్రాల మల్లేష్,కండె కొండయ్య, డప్పు తిరుపతి,బొయిని రాములు,అంజి,ఎలకపల్లి లక్ష్మణ్, శ్రీనివాస్,మేకల సునీల్,మేకల శ్రావణ్ ఉన్నారు.

## అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ని గెలిపించండి

**సూర్య, వీణవంక**



ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఎజెండాగా పెట్టుకొని పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కొరుతూ సర్పంచ్ జున్నుతుల లక్ష్మి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వాళ్ళ జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసిఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కౌశిక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జున్నుతుల జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన బి ఆర్ ఎస్ పార్టీని ఓడించాలి

**- ఏఐఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు శివసాయిరెడ్డి**

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి, నిరుద్యోగ యువతను విస్మరించిందని ఏ ఐ ఎస్ ఎఫ్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు శివసాయిరెడ్డి విమర్శించారు. మంగళవారం జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఛార్జ్ షీట్ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివసాయి రెడ్డి మాట్లాడుతూ 2014,2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని బిఆర్ఎస్ పార్టీనీ, కెసిఆర్ నీ ఓడించడానికి విద్యార్థి, నిరుద్యోగులు సిద్ధం కావాలని, నియోజకవర్గంలో ఓట్ల కోసం వచ్చే బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రశ్నించాలని ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్, రాహుల్ (జాయింట్ సెక్రటరీ) నాగరాజ్ సంయుక్త కార్యదర్శి, సౌమ్య, నాగరాణి బాలికల జిల్లా సభ్యులు పిలుపునిచ్చారు. “విద్యార్థి, నిరుద్యో గులను విస్మరించిన బిఆర్ఎస్ ని ఓడిద్దాం” పిలుపునిస్తూ విద్యార్థి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించి, తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీని ఓడించాలని , విద్యార్థి, నిరుద్యోగుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో విద్యార్థి, యువకుల హక్కులను, కెసిఆర్ పూర్తిగా తుంగలోతొక్కారని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు కాలేదని, ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసి, ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చారని తెలిపారు. లక్ష ఉద్యోగాల హామీ గాలికొదిలేసి, ప్రశ్నాపత్రాల లీకేజీలతో, నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యారని బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో లో విద్యార్థి, యువకుల సంక్షేమ ఊసే లేదని, విద్యార్థి, నిరుద్యోగ యువత జీవితాలతో చెలగటం ఆడిన కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ ఓటమే లక్ష్యంగా విద్యార్థి లోకాన్ని, వారి తల్లితండ్రులను ఏకం చేస్తామని, ఛార్జ్ షీట్ కరపత్రాలను ప్రతి విద్యార్థి, నిరుద్యోగ వద్దకు తీసుకెళ్తామని, ఓట్ల కోసం ఇంటింటికి వచ్చే బిఅర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని శివ సాయి రెడ్డి, అక్రమ్, సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల మండలి సభ్యులు అక్రమ్ మాలిక్, మేకల సంజయ్, బెతెల్లి శివ సాయి రెడ్డి ,సౌమ్య,నాగరాణి , రాహుల్, నాగరాజ్ ఇతరులు పాల్గొన్నారు




## తిరిగి విధుల్లో చేరిన ఏఆర్ ఏ.ఎస్పీ జనార్దన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అనారోగ్య కారణాలవల్ల సెలవుపై వెళ్ళిన జగిత్యాల జిల్లా ఏ ఆర్ ఎఎస్పి జనార్దన్ రెడ్డి తిరిగి విధుల్లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం తిరిగి విధుల్లో చేరిన ఆయన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ సస్పెన్షన్

**సూర్య జగిత్యాల**

ధర్మపురి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి. శేకర్ నాయక్ తన నివాసం ఉంటున్న ఇంటి దగ్గర ఉన్న మహిళ ఇంటికి అర్ధరాత్రి వెళ్లి అసభ్యంగా ప్రవర్తించి భయభ్రాంతులకు గురి చేసినట్టు బాధితురాలు ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేశారు. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ మహిళల పై జరిగే హింస చర్యలను సహించేది లేదని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారు. ఏ స్థాయిలో ఉన్న వారు అయిన సరే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డికే మా మద్దతు

**- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సారంగం**

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకంతో దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మా మద్దతు అని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడపాక సారంగం, జిల్లా కార్యదర్శి జీడి లక్ష్మణ్ లు అన్నారు. మంగళవారం హుజురాబాద్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ప్రధాని మోడీ బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. ఎస్సి ఉపకులాలను ఓటు కోసం వాడుకొని వదిలేయాలని బిజెపి చూస్తుందన్నారు. తెలంగాణలో గెలవాలనే ఉద్దేశంతోనే మందకృష్ణ ను అడ్డం పెట్టుకొని ఎస్సీ ఉపకులాల ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నో బిల్లుల మీద ఆమోదం తెలిపిన కేంద్రం ఎస్సీ వర్గీకరణ బిల్లు మీద ఎందుకు ఆమోదం తెలుపలేదో చెప్పాలన్నారు. బిజెపి ఓట్ల రాజకీయం చేస్తుందని అన్నారు. ఎస్సీల కోసం ఎంతో ఆలోచించి ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు ప్రవేశపెట్టారని, దళితులంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. హుజురాబాద్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి ఉంటుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఈర్ల రమేష్, కుమార్, దేవయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికే, నిజాయితీకే పట్టం కట్టండి

**సూర్య, కోరుట్ల టౌన్**



ఈ నెల 30న జరుగనున్న ఎన్నికలలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి, నిజాయితీకే పట్టం కట్టండని కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి జరిగిందని, కరెంటు మంచినీళ్లు బీడీ కార్మికులకు పెన్షన్లు అందుతున్నా యన్నారు. కరోనా కష్ట కాలంలో ఆపదలో ఉన్నవారికి నేను అండగా నిలిచానని, బిజెపి అభ్యర్థి తనకంటే వయసులో పెద్ద వారిని నోటికి వచ్చినట్టు తిట్టడం సరైనది కాదన్నారు. పార్టీ సిద్ధాంతాలు తెలుసుకొని ఓటు వేసి మంచి నాయకున్ని ఈ ఎన్నికల్లో ఎన్నుకోవాలన్నారు. మనం వేసే ఓటు మన పిల్లల భవిష్యత్ తరాలపై ఆధారపడి ఉంటుందని, అందుకే గులాబీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కాటిపల్లి మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సాయిని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం

**సూర్య మల్యాల**



చొప్పదండి బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మల్యాలమండలం మానాల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారుతెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ సుంకే రవిశంకర్ ను భారీమెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నలువాల సంజీవ్ ఏడిపల్లిరాజయ్య సతీష్ గౌడ్ అంజి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజారాం పల్లి లో సెంట్రల్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

**సూర్య ఎండపల్లి**



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ సంప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ రవీంద్ర కుమార్,బిఎసెఫ్ డిఎస్పీ సురేష్,దీపాంకుర్ ,సీఐ రమణ మూర్తి, ఎస్సై లు కొక్కుల శ్వేత,గొల్లపల్లి ఎస్సై నరేష్ కుమార్,జిల్లా ఏఆర్,బిఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది ప్రజలతో కలసి రాజారాం పల్లి గ్రామ పంచాయతీ వద్ద కు రాగా సర్పంచ్ గెల్లు శేఖర్ గ్రామస్థులు పూల దండలతో స్వాగతం పలికారు. స్థానిక పి ఎస్ ఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీ గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ఎండ పల్లి మండల కేంద్రం కు రాగా సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి అధ్వర్యంలో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎస్బి డిఎస్పీ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛ గా వినియోగిం చుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు.కేంద్ర ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది మహ్మద్ ఆదిల్, మల్లేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రులకు ఎంతో సహకారం చేశారు ఎమ్మెల్యే

**- రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్**

**సూర్య, మెట్ పల్లి టౌన్**

కోరుట్ల నియోజకవర్గంలోని గంగపు త్రులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసా గర్ ఎంతో సహకారం చేశారని రాష్ట్ర గంగపుత్ర ఐక్యవేదిక అధ్యక్షులు కావూరి వెంకటేష్ మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే పై వచ్చిన ఆరోపణలపై ఖండించారు. దేవుళ్ళ పేరు చెప్పి చిచ్చులు పెట్టే ఇతర పార్టీ చేసిన కుట్రగా అభివర్ణించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రులకు తొమ్మిది ఏళ్లలో ఎంతో సహకారం చేశారని, అరవై ఏళ్ల పరిపాలనలో జరగని అభివృద్ధి తొమ్మిది ఏళ్ల పరిపాలనలో గంగపుత్రులు ఎంతో అభివృద్ధి చెందారని తెలిపారు. గంగ పుత్రులు ప్రభుత్వం ఇచ్చే చేపలతో ఎంతో అభివృద్ధి చెందారని,అలాగే మత్స్యకారులకు వాహనాల పంపిణీ మరియు సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయడం వంటి అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం లో జరిగాయని తెలిపారు. ఇకా వచ్చేది తెలంగాణ ప్రభుత్వమేనని కోరుట్ల నియోజకవర్గంలో చేపలు పట్టేవారు,ముదిరాజులు లేరని ఇక్కడే ఉండేవారు గంగపుత్రులని అన్నారు.ఈ కార్యక్రమంలో పారిపెల్లి రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే లెక్కలేసి కరెంటిస్తరు

**- బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్**

**సూర్య మంథని రూరల్**

మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవ చేస్తా ఆలోచన చేయకుండా కాంగ్రెస్‌కు ఓటేస్తే ఐదేండ్లు లెక్కలేసి కరెంటు ఇస్తరని బీఆర్ఎస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం లక్కేపూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెస్సోళ్లు మాత్రం మూడు గంటల కరెంటు ఇస్తామని ప్రకటిస్తున్నారని, 10హెచ్‌పీ మోటారు పెట్టుకుంటే గంటలో ఎకరం నీళ్లు పారుతాయని లెక్కలు వేస్తున్నారని ఆయన తెలిపారు. 24గంటల కరెంటు కావాలో మూడు గంటల కరెంటు కావాలో రైతులు ఆలోచన చేయాలన్నారు. ఆనాడు రైతుల కరెంటు కష్టలు చూసిన సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి వ్యవసాయం పండుగలా జరుపుకోవాలని 24గంటల కరెంటు, సాగునీరు, ఎరువులతో పాటు పెట్టబడి సాయం అందిస్తు న్నారని ఆయన



వివరించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎరువుల కోసం చెప్పులు లైన్‌లో పెట్టడం, కరెంటు కోసం సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలు చేసిన సంఘటనలు మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ అవే పరిస్థితులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేండ్ల పాలన, పదేండ్ల ముందు కాంగ్రెస్ పాలనపై బేరీజు వేసుకోవాలని, తాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పనితీరును గమనించాలని అన్నారు. రైతుబీమా తరహాలో కేసీఆర్ భీమా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని, ప్రతి కుటుంబానికి ఐదులక్షల బీమా ఉంటుందన్నారు. అదే విధంగా ప్రతి గృహినికి మూడు వేలు, పెట్టుబడిసాయం, ఆసరా పింఛన్‌ల పెంపు జరుగుతుందన్నారు. ఈ పథకాలతో పాటుతాను పుట్ట లింగమ్మట్రస్టు ద్వారా సేవలు అందిస్తానన్నారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరీ చేయించి ప్రభుత్వం మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి దగ్గరుండి ఇళ్లు నిర్మించి ఇస్తానని అన్నారు. గ్రామాల్లో గృహలక్ష్మి పథకం ద్వారా నిర్మించి ప్రతి ఇంటిలో తన సాయం ఉంటుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తోటగోపయ్యపల్లిని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు అయిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాంగానే వచ్చే సర్పంచ్ ఎన్నికలు తోటగోపయ్యపల్లిలోనే జరుగుతాయని ఆయన తెలిపారు. నాలుగేండ్లలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి, సేవలు మీ కళ్ల ముందే ఉన్నాయని, మళ్లీ ఆదరించి ఆశీర్వదిస్తే మీ కుటుంబసభ్యుడిలా ఐదేండ్లు సేవ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిట్ట సత్యనారాయణ మాజీ సర్పంచ్ కొత్త శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకు ఎల్.హెచ్.పి.ఎస్ మద్దతు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్**

**సూర్య మంథని**

లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్ పి.ఎస్) డిమాండ్లను పరిష్కరించినం దుకు బి.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతు మద్దతు తెలుపుతున్నామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ తెలిపారు. ఈరోజు పెద్దపల్లి జిల్ల మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన ఆదివాసి సంఘాల ఉద్యమాలను గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 3451 త%శీ%డాలు, గుడాలను నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు, పది శాతం రిజర్వేషన్, నాలుగు లక్షల పైచిలుకు పోడు భూములకు పట్టాలు, రైతుబంధు, రైతు బీమా తో పాటు ఎకరానికి ఐదు 5000 చొప్పున సహాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతు న్నామని ఆయన పేర్కొన్నారు. గత 27




సంవత్సరాలుగా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉద్యమాలు జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ టిడిపి పార్టీ ఏనాడు పట్టించుకోలేదని,మా గిరిజన ఓట్లతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసి మోసం చేశారని ఆయన వివరించారు. కెసిఆర్ గారు హైదరాబాదులో బంజారా భవన్ ఆదివాసి భవన్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రతి తండాలో నిర్వహించి మా ఆత్మగౌరవాన్ని పెంచారని వాసు నాయక్ పేర్కొన్నారు, రాష్ట్రంలోని 45 లక్షల మంది గిరిజనులు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తమ మద్దతును చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతం నక్సల్ ప్రాంతంగా అభివృద్ధి చెందని ప్రాంతంగా పేరుపొందిందని దీనికి ముఖ్యకారకులు ఈ బ్రాహ్మణులేనని ఆయన పేర్కొన్నారు. గోదావరి పరి వహరిహక ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసులకు మహాదేవపూర్ ప్రాంతంగా ఐటీడీఏ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి పాదనలు పంపిస్తే వీరు అడ్డుకున్నారని గిరిజనులకు తీవ్రంగా అన్యాయం చేశారని ఆయన వివరించారు. గిరిజనం అంత ఏకమై పుట్ట మధు గారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బోడ రమేష్ నాయక్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి భూక్య బాలాజీ నాయక్ , భానోత జగన్ నాయక్, లావుడియా అర్జున్ నాయక్, లావుడియా ప్రవీణ్ నాయక్, అజ్మీర వెంకట్ రామ్, లావుడియా భాస్కర్, నునావత్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# రామగుండం ప్రజలారా.. ఆలోచించి అభివృద్ధికి ఓటెయ్యండి

**- రౌడీ మూకల అరాచకాలతో రావణ కాష్టంలా మారే ప్రమాదం - నోట్ల కట్టలతో ప్రజలను కొనాలని చూస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి**

**- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గ ప్రజలారా.. నవంబర్ 30 నాడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి అభివృద్ధికి ఓటేయాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ రామగుం డం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని విశ్వం ఫంక్షన్ హాల్ లో నిర్వహి ంచిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ రెండుసార్లు ఓడిపోయాననే సెంటిమెంట్ ను ప్రజల్లోకి తీసుకు పోయి, దొంగ నాటకాలు ఆడుతూ, కల్లబొల్లి మాట లతో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజలను మోసం చేసే ప్రయ త్నం చేస్తున్నాడని ఆరోపించారు. కోట్ల రూపాయలను ఇక్కడికి తీసుకు వచ్చి ప్రజలను కొనుగోలు చేయాలని అతని ఆలోచనలను ప్రజలు తిప్పి పుట్టాలని పిలుపునిచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దిగజారుడు రాజకీయానికి తెర లేపాడని నోట్ల కట్టలతో అధికారులకు పట్టుబడడమే కాకుండా, తనపై దుష్ప్రచారం కోసం ముద్రించిన కరపత్రాలను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ దాడుల్లో పట్టుబడడం జరిగిందన్నారు. గెలవడం కోసం తనపై దుష్ప్రచారమే లక్ష్యంగా ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను ఇక్కడ దింపడమేగాక, ఆంధ్ర ఏజెన్సీ నిర్వహించే సోషల్ మీడియాలో తనపై అసభ్యకర పోస్టులు పెట్టి సోషల్ దాడులు చేయడానికి ప్రజలు సైతం అసహ్యించుకుం టున్నారని అన్నారు. ప్రతిసారి ఎన్నికల్లో ఓడిపో యిన తర్వాత హైదరాబాద్ కు వెళ్లి అనేక అక్రమ దందాలు, అవినీతి పనులు చేసి కూడబెట్టిన కోట్ల రూపాయల డబ్బులతో రామగుండం ప్రజలను కొనాలని మక్కాన్ సింగ్ చూస్తున్నాడని ఆరోపించారు. పట్టుబడ్డ డబ్బు సంచులను ఏ దందాలు చేసి సంపాదించాడో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సదరు అభ్యర్థిపై ఉందని, ఆంధ్ర ప్రాంత ముఠాలను దించి క్షుద్ర రాజకీయాలకు తెరలేపి పచ్చగా ఉన్న రామగుండం నియోజకవర్గాన్ని రావణ కాష్టంగా మార్చాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని చందర్ కోరారు. పొరపాటున కాంగ్రెస్ కు ఓటు వేస్తే రౌడీ మూకల అరాచకాలతో నియోజకవర్గం రావణ కాష్టంలా మారే ప్రమాదం ఉందని చందర్ హెచ్చరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం కలిగిన బీఆర్ఎస్ పార్టీ అనే విషయాన్ని ప్రజలు గుర్తించి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రామగుండం నియోజకవర్గాన్ని దత్తత



తీసుకుంటానన్న మంత్రి కేటీఆర్ మాటలను ప్రజలు ఒకసారి నెమరు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీలు, జెండాలు, కులాలు, మతాలు పక్కనపెట్టి ఉద్యమంలో తనతో పాటు కదం కదం కలిపి నడిచిన రామగుండం నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం చేయి చేయి కలిపి తనతో సహకరించాలని చందర్ కోరారు. ఈ మీడియా సమావేశంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టిబిజికేఎస్ అధ్యక్షులు బి. వెంకట్రావు, నాయకులు కౌశిక హరి, పి.టి.స్వామి, కో ఆప్షన్ సభ్యురాలు తస్నీంబాను మాదాసు రామమూర్తి, మేతుకు దేవరాజ్, ముప్పిడి సత్యప్రసాద్, చిప్ప రాజేష్, మీసాల కృష్ణ, గోవర్దన్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ అభ్యర్థి దాసరికి ట్రస్మా మద్దతు

**- రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ రావు.**




**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి అసెంబ్లీ బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన దాసరి మనోహర్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు అబ్బు కేశవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్ ప్రకటించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ట్రస్మా సంఘం తీర్మానం మేరకు ఆయా విద్యాసంస్థల్లో పనిచేసే, చేసిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, ప్రస్తుత, పూర్వ విద్యార్థులు పెద్దపల్లి నియోజకవర్గంలో దాసరి మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ట్రస్మా సభ్యులు పార్టీలకు అతీతంగా సంఘం తీర్మానానికి కట్టుబడి ఉండాలన్నారు. దాసరి మనోహర్ రెడ్డి గెలిచేలా ట్రస్మా సభ్యులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

# విద్య, వైద్యాన్ని టిఆర్ఎస్ నిర్వీర్యం చేసింది

**- టీపీసీసీ అధికార ప్రతినిధి దాసరి భూమయ్య**



**సూర్య, హుజురాబాద్**

టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో విద్య, వైద్య రంగాలను పట్టించుకోక నిర్వీర్యం చేసిందని పిసిసి అధికార ప్రతినిధి దాసరి భూమయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని సంపదను అంతా దోచుకుందని అన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నికల్లో ఓడించాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ను గెలిపించాలని ఆయన కోరారు. ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులే నేటికీ ఉన్నాయని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు 38 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రారంభిస్తే కమిషన్లు దండుకోవడానికి కేసీఆర్ సర్కార్ కాళేశ్వరం రీ డిజైనింగ్ చేసిందన్నారు. కేసిఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తిప్పారపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందకు వారిఓటుహక్కును తప్పక వినియోగించుకోవాలి

## - ఓట్లను కోరుతు వచ్చే ఎస్.ఎం.ఎస్ లపై ఫిర్యాదులను సమర్పించండి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజలందరు తప్పకుండా వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి విజ్ఞప్తి చేశారు. ఓటును వినియోగించుకోకపోయినట్లయితే దానికి ఎటువంటి విలువ ఉండదని. మీరు ఓటు హక్కును వినయోగించుకోవాలనే నిర్ణయం రాబోయే 5 సంవత్సరాల వరకు వర్తిస్తుంది కాబట్టి, ఎటువంటి ప్రలోబాలకు గురికాకుండా నిక్కచ్చిగా మీ ఓటుహక్కును వినియోగించు కోవాలని అన్నారు.28 నవంబర్ 2023 నుండి 30 నవంబర్ 2023 (48 గంటలు) వరకు ప్రజలకు వచ్చే ఎస్ ఎం ఎస్ సంక్షిప్త సందేశాలపై 9030172072 ఫోన్ నెంబరుకు ఫిర్యాదు చేయాలని, అలాంటి ఫిర్యాదులపై ఐపిసి, ప్రజా ప్రాతినిద్య చట్టం 1951 ప్రచారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంగళ వారం సాయంత్రం 5 గంటల నుండి 30-11-2023 పోల్ ముగిసే వరకు సైలెంట్ పిరియడ్ ను పాటించాల్సి ఉంటుందని, అదే విధంగా డ్రై డే కు నిర్వహించిన జిల్లాలో ఉన్నటు వంటి అన్ని మద్యం షాపులను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. మెడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను మరింత పకడ్బందీగా చేయడంలో బాగంగా జిల్లాలోని ఎఫ్.ఎస్.టి, ఎస్ఎస్టి బృందాలను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంట్రిగెటెడ్ కంట్రోల్ రూంల ద్వారా మరింత పకడ్బందీగా పరిశీలించడం జరుగుతుందని పేర్కోన్నారు. జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 289 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగిందని, తోమ్మిది వందల పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ను, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు వచ్చిన ఏపిక్ కార్డులన్నింటిని ఇప్పటికే అందజేయడం జరుగగా, సోమవారం నాడు జిల్లాకు వచ్చిన మరో 6700 ఎపిక్ కార్డుల పంపిణిని కూడా నిర్వహించడం జరుగుతుందని పేర్కోన్నారు. 96శాతం ఓటర్ ఇన్ఫర్మెషన్ స్లిప్పులను



బిఎల్ఓల ద్వారా ప్రతి ఇంటికి పంపిణి చేయడం జరిగిందని, ఓటర్ ఇన్ ఫర్ మెషన్ స్లిప్పుల పంపిణి ద్వారా బదిలి, చనిపోయిన ఓటర్లను గుర్తించడం జరుగుతుందని, 1.93 శాతం బదిలి,చనిపోయిన ఓటర్లను జిల్లాలో గుర్తించడం జరిగిందని అన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను మంగళవారం సాయంత్రం నుండ కఠినంగా అమలు చేయడం జరుగుతుం దని, అందులో బాగంగా మంగళవారం సాయం త్రం 5 గంటల నుండి టెలివిజన్ ద్వారా గాని, సంక్షిప్త సందేశాలు, వాయిస్ రికార్డెడ్ ఫోన్ కాల్స్, వాహనాలు, లౌడ్ స్పికర్, క్యాంపేన్ లు జరగరాదని వాటికి అనుమతులు కూడా ఇవ్వడం జరగదని పేర్కోన్నారు. మద్యం అమ్మకాలు, రవాణ జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరిం చడం జరుగుతుందని. ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖల ద్వారా పరిశీలించడం జరుగుతుందని పేర్కోన్నారు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో ఓటుహక్కు లేని రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎవరు ఉండకూడదని, మీడి యా ద్వారా ఎటువంటి ఒపినీయన్ పోల్స్ నిర్వహిం చడం, ప్రచారం చేయడం వంటివాటిని చేయకూడదని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల లోపల పోలింగ్ సంబంధించిన పనులు మాత్రమే జరగాలని, ఎటువంటి రాజకీయ ప్రచారానికి సంబంధించి ఎటువంటి కార్యక్రమా లను కూడా నిర్వహించరాదని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటుకు సంబంధించిన వివరాలను తెలుసుకోడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు ఇన్ ఫర్మెషన్ స్లిప్ ఓటరుకు అవగాహన కల్పించడానికి మాత్రమే పనిచేస్తుందని, ఎపిక్ కార్డు కాకుండా 12రకాల ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డులలో ఎదో ఒకటి ఓటరు పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళి ఉంఘనలపై వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇకపై ఎదైన ఉలంఘన జరిగితే నేరుగా ఫిర్యాదు చేసిన వాటిపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అంకిత భావంతో స్విప్ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 25వేల కొత్త ఓటర్లను నమోదు చేయడం జరిగిందని, కళాశాలలో నిర్వహించిన స్వీప్ కార్యక్రమాల ద్వారా 5507 మొదటి సారి ఓటుహక్కును కల్పించడం జరిగిందని తెలిపారు. 21 సంవత్సరాలు నుండి 28 సంవత్సరాలు గల 11200 మంది యువ ఓటర్లును గుర్తించి వారందికి ఎపిక్ కార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో హెూంఓటింగ్ 12డి ఫారాలను సమర్పించిన 1195 మంది దివ్యాంగులు, వయోవృద్దుల ఇళ్లవద్దకే వెళ్లి హెూం ఓటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ బుదవారం వరకు అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా జిల్లాలో 5700 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగా, అందులో 5400 మంది మన జిల్లాలకు చెందిన వారని, ఇక్కడ పనిచేస్తూ, మరో జిల్లాలో ఓటుహకు కలిగి ఉన్న 1200 మందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. ఫామ్ 12 సమర్పించక పోవడం, ఎలక్షన్ డ్యూటి ఆర్డర్ జతచేయకపోవడం, బయటి జిల్లా ఆర్వోల నుండి ఫారం ఇక్కడకు చేరుకోకపోవడం వంటి కారణాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ లో కొంత ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొవాల్సి వచ్చిందని తెలిపారు.

# జిల్లాలో విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు

## - అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు, నైట్ డామినేషన్ ఎక్సర్సైజ్

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలదృష్ట్యా, నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనున్నందున, చివరి 48 గంటలు కాగా, అక్రమంగా డబ్బు, మద్యం, ప్రజలను ప్రలోభపెట్టు ఇతర వస్తువుల అక్రమ తరలింపుకు పెద్ద ఎత్తున తరలించుటకు అవకాశం ఉన్నందున వాటికి అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు చేపడుతున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. వారి ఆదేశాల మేరకు జిల్లాలోని పలుచోట్ల కేంద్ర సాయుధ బలగాలు మరియు జిల్లా హెడక్వార్టర్స్ పోలీసులు ఉమ్మడి బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు, మెరుపు దాడులు జరుపుతున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఈ దాడులు కొనసాగుతాయన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.





# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా....

## - ఎన్నికల ప్రచారంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మీ ఇంటి ఆడబిడ్డ లాంటి దాన్ని ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని పెద్దపల్లి అసెంబ్లీ బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లను ఒక్కసారి ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన దాసరి ఉషకు మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు దోచుకొని, దాచుకున్న సంపదతో ఎన్నికలలో ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు, వారి మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు, అధికారం లేక ముందే ఎన్నో మంచి కార్యక్రమాల్ని చేసి మీ ముందు ఉంచానని,ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అన్నారు. నన్ను ఆశీర్వదించడానికి వేలాదిగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను గద్దె దించి తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలి

## - కాంగ్రెస్ విజయభేరి మంథని సభలో సినీ నటి, మాజీ ఎంపీ విజయశాంతి

**సూర్య మంథని**



కెసిఆర్ ను గద్దె దించి తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలని మంథనిలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో సినీ నటి ,మాజీ ఎంపీ విజయశాంతి పిలుపునిచ్చారు.కాంగ్రెస్పార్టీ అద్భుతమైన మేనిఫెస్టో రూపొందించిన మంథని ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంథని నియోజకవర్గం లో లాయర్ దంపతుల హత్య, నేరెళ్లలో ఇసుక లారీ ఘటన, రాష్ట్రంలో రైతులకు సంకెళ్లు వేసి నడిపించిన ఘటన, తెలంగాణ ప్రభుత్వంలో జరుగుతున్న హింసపై విజయశాంతి మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో వంటలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని, మేడిగడ్డ ప్రాజెక్టు కుంగి పోయి ప్రజాధనం లక్షల కోట్లు వృధా అయ్యిందని, బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, కవిత లిక్కర్ స్కామ్ లో దోషి అని తెలిసి కూడా మోడీ ఎందుకు వదిలేశారన్నారు. కెసిఆర్ గెలిస్తే తెలంగాణ చస్తదని,కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ బ్రతుకుతుందని అందుకే కాంగ్రెస్కు ఓటేసి శ్రీధర్ బాబును భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యుత్ కష్టాలు తీర్చింది కాంగ్రెస్ పార్టీ నేనని ,2009లో 9 గంటల ఉచిత కరెంటు ఇచ్చామని, అనేక విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పామని, మంథని నియోజకవర్గం లో అనేక విద్యాలయాలు స్థాపించి విద్యార్థులు చదువుకోవడనికి అవకాశం కల్పించామని, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపితే చంపుతామంటూ దాడులు చేస్తున్నారని రౌడీయిజం, గుండాయిజం చేస్తున్నారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ముంపుకు గురవుతున్న రైతులకు పంట నష్టం ఇస్తామని, కరకట్టలు నిర్మిస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ, వ్యవసాయ డిగ్రీ కాలేజీ, నర్సింగ్ కాలేజీ మంథని నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి రథోత్సవం మంగళవారం శోభాయమానంగా జరిగింది. ఆధ్యాత్మిక చింతన, భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథోత్సవ వేడుకలు మార్మోగాయి. అందంగా అలంకరించిన రథంపై ఉంచిన స్వామి వారి ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆలయం నుండి ప్రారంభమైన



ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా కొనసాగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా, హనుమాన్ ఆలయం, ఇందిరాచౌక్ మీదుగా తిరిగి స్వామి వారి రథం కోవెళకు చేరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్, నాయకులు అంబటి గంగాధర్, దాసరి గంగారాజం, ఆకుల వెంకటి, ఇప్ప మల్లేశంలతో పాటు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పిల్లలు కలగడం లేదని ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్యకోనరావుపేట**



పెళ్ళై 25ఏళ్ళైనా పిల్లలు కలగడం లేదని మానసిక వేదనకు గురై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో జరిగింది.పోలీసులు ,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెదిరే దేవయ్య(45) గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ భార్య బీరవ్వ తో కలసి జీవిస్తున్నారు. పెళ్ళై ఏళ్లు గడుస్తున్నా, లక్షలు ఖర్చు చేసి హాస్పటల్ల చుట్టూ తిరిగిన పిల్లలు కలగడం లేదని మానసిక వేదనకు గురై తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో దేవయ్య మనోవేదనకు గురై జీవితం పై విరక్తి తో మంగళవారం ఉదయం గ్రామ శివారులోని బుచ్చిదొర మామిడితోట వాగు ఒడ్డుకు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అటుగా వెళ్లిన రైతులు చూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా మృతదేహం వద్ద భార్య బీరవ్వ రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. విషయం తెలుసుకున్న ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. డెడ్ బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పటల్ కు తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ మల్యాల దేవయ్య కోరారు.

## రసమయి బాలకిషన్ కే తమ సంపూర్ణ మద్దతు

**- అంబేద్కర్ సంఘం నాయకులు**

**సూర్య /తిమ్మాపూర్ కరీంనగర్ ప్రతినిధి**

బిఆర్ఎస్ మానకొండూరు అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అంబేద్కర్ సంఘం నాయకులు స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మండల అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మానకొండూరు నియోజకవర్గంలో దళితుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అంతేకాకుండా దళితుల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తూ,వారి అభ్యున్నతికి పాటుపడుతూన్నారు.ఇటీవలే తిమ్మాపూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ గారు నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అమలు చేస్తానని ప్రకటించిన సందర్భంగా దళితుల బాగు కొరకు మంచి అవకాశాన్ని సీఎం కెసిఆర్ చే ప్రకటింపజేసిన ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, మనందరం ఇట్టి విషయాన్ని తలుచుకొని కారు గుర్తుకు మరో సారి ఓటు వేసి రసమయి బాలకిషన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతే కాకుండా అంబేద్కర్ సంఘ భవనాల నిర్మాణానికి, మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు రసమయి బాలకిషన్ ఎనలేని కృషి చేస్తూ నియోజవర్గంలోని గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆశయాలకు, వారి అభ్యున్నతికి అనుగుణంగా దళితులకు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం సీనియర్ నాయకులు బోయిని కొంరయ్య,మాతంగి లక్ష్మణ్,వంతడుపుల సంపత్, పారునంది జలపతి,సంగుపట్ల మల్లేషం,గంగిపల్లి సంపత్,కోయడ మురళి,బొర్రా రవీందర్, నగునూరి బాపు, వంశీ,కవ్వంపల్లి పద్మ, తటిపెల్లి చంద్రమౌళి, శనివారపు యాదగిరి,కవ్వంపల్లి రాజయ్య, కుంభాల లత,రొడ్డ రమేష్, శ్రీనివాస్,కనకం రాములు,కన్నం నర్సయ్య,తూర్పాటి అజయ్, కిన్నెర బాలస్వామి, గూడ తిరుపతి,తాళ్లపెల్లి నందకిషోర్,తాటిపెల్లి సంపత్,సతీష్, బెజ్జంకి సంపత్,అసంపెల్లి అశోక్,కొమ్ము సంపత్,సముద్రాల మల్లేష్,కండె కొండయ్య, డప్పు తిరుపతి,బొయిని రాములు,అంజి,ఎలకపల్లి లక్ష్మణ్, శ్రీనివాస్,మేకల సునీల్,మేకల శ్రావణ్ ఉన్నారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించండి

**- కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు**

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు తన మద్దతుదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలలో, ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన లో ప్రజల అవసరాలు తీరలేదని, కేవలం ఎమ్మెల్యేలు, మంత్రులు వారి వారి ప్రయోజనాలే కాపాడుకున్నారని అన్నారు. టిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే వారంతా కాంగ్రెస్ వైపు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజల ఆశలను తీర్చడం కోసం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను తీసుకొని వచ్చిందని అన్నారు. 6 గ్యారంటీలతో రాష్ట్రంలోని ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి లను ప్రజలు ఓడించాలని ఆయన కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, పుష్పలత, కాజీపేట శ్రీనివాస్, కాళీక్ హుస్సేన్, సందమల్ల బాబు, ఎర్ర కుమార్, కొలిపాక శంకర్, కల్లూరి కిరణ్, అప్సర్, ఉప్పు శ్రీనివాస్, దశరథం, శ్రీనివాస్, జమదగ్ని, బండ నవీన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు సీల్..

**ఎక్సైజ్ అధికారులు.**




**సూర్య ఇల్లందకుంట:**

ఉమ్మడి జమ్మికుంట మండలంలోని వైన్స్ షాపులకు సిల్ వేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ ఎండి అక్బర్ హుస్సేన్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధన ప్రకారం పై అధికారుల ఆదేశాల మేరకు ఇల్లందకుంట జమ్మికుంట మండలాలలో 16 వైన్స్ షాపులు మూడు బార్ షాపుల కు 28 తారీకు 5:00 లోపు ఎన్నికల నిబంధనల ప్రకారం సీల్ వేయడం జరిగిందని తెలిపారు తిరిగి ఎన్నికల అనంతరం షాపులు తెరుచుకోనున్నట్లు చెప్పారు ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన చొ చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన అన్నారు.




## మండలంలో 144 సెక్షన్ అమలు

**సూర్య చందుర్తి**



రేపు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ముగియడంతో చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలు జరుగుతుందని మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి మండ లంలో ప్రచార కార్యక్రమాలు మైకులు సభలు సమావేశాలు ఇంటింట ప్రచారాలు అలాగే వాట్సాప్ ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్‌లలో ప్రచార కార్యక్రమాలు చేపట్టరాదని ఎన్నికలను విజయవంతం చేయుటలో ప్రజలు పోలీసులకు సహకరించాలని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రచారానికి తెరపడింది

**- 144 సెక్షన్ అమలు - ఎస్ఐ.డి.సుధాకర్.**

**సూర్య. ఇల్లంతకుంట**



గత 25 రోజులుగా గ్రామాల్లో కొనసాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం 05.గంటలతో ప్రచారానికి తెర పడిందని, ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా ప్రచారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏస్ ఐ. డి. సుధాకర్ హెచ్చరించారు. గ్రామాల్లో ఏ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి పోస్టర్లు, బ్యానర్లు, స్టిక్కర్లు, కండువాలు వేసుకుంటే కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.మంగళవారం నుండి రేపటి వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని,ఈ పీరియడ్ సైలెన్స్ పీరియడ్ లౌడ్ స్పీకర్లు పెట్టడానికి అనుమతి లేదన్నారు. ఇతర ప్రాంతాల వ్యక్తులు ఉండడానికి వీలు లేదని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి

**- చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలి**

**- విజయ భాస్కర్ రావు**



**సూర్య కోనరావుపేట**

బీఆర్ఎస్ తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని, చల్మెడ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ లీడర్ సీఎం కేసీఆర్ మేనల్లుడు పర్వతనేని విజయభాస్కర్‌రావు కోరారు. మంగళవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ మావోయిస్టు దళసభ్యురాలు నేరెళ్ల జ్యోతితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... 60 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ రైతులకు ఏం చేయలేదన్నారు. రైతులకు రైతు బంధు ఇచ్చి ఆదుకున్న ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల చంద్రమౌళి,బీఆర్ఎస్ నాయకులు కోల శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లకు ఐటీ రంగాన్ని తీసుకువస్తా..

**-సిరిసిల్ల రోడ్ షోలో మంత్రి కేటీఆర్ హామీ. - వారానికి రెండు రోజులు నియోజకవర్గంలో ఉంటా**

**- ప్రతిపక్ష పార్టీలు దిక్కుమాలిన పార్టీలు - రోడ్ షోలో జనాన్ని చూస్తే విజయోత్సవ సభ లాగా అనిపిస్తుంది**

01 సూర్య రాజన్న సిరిసిల్ల.

ఐటి రంగాన్ని సిరిసిల్ల పట్టణానికి తీసుకువచ్చే బాధ్యతను తానే తీసుకుంటానని బిఆర్ఎస్ సిరిసిల్ల అభ్యర్థి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కేటీఆర్ సిరిసిల్లలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో కి పట్టణ ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వేలాదిమంది ప్రజలు టిఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ2009 లో మొదటిసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన సిరిసిల్ల ప్రజలకు చర్మం ఒలిచి ఇచ్చిన మీ రుణం తీర్చుకో లేనన్నారు.ఇప్పటికే నాలుగు ఎలక్షన్ లో గెలిపించారని, ఇక్కడికి తరలి వచ్చిన ప్రజలను చూస్తే ఎలక్షన్ లాగా లేదు,విజయోత్సవ సభ లాగా ఉందన్నారు.ఇప్పటివరకు సిరిసిల్ల నియోజ కవర్గ ప్రజలు చూస్తున్నది ట్రైలర్ మాత్రమేనని, ముందున్నది అసలు సినిమా చూపిస్తాన న్నారు.సిరిసిల్ల చుట్టూ కరీంనగర్, కామారెడ్డి వెళ్ళే రోడ్డును నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.వేములవాడ సిరిసిల్ల పట్టణాలను కలిపి టూరిజం హబ్ చేస్తానని, సిరిసిల్ల ప్రత్యేకమైన గుర్తింపు తీసుకు వస్తానన్నారు.త్వరలోనే సిరిసిల్ల రైలు కూత వినిపిస్తానని కేటీఆర్ వెల్లడించారు.సిరిసిల్ల ప్రజలు చరిత్రలో మరిచిపోకుండా పనులు చేస్తానని, తరువాత తరం పిల్లలు 100 సంవత్సరాలు గుర్తుండేలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.సిరిసిల్లలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, కానీ ఇక్కడి కొందరు సన్నాసులు ఎం మార్పు కావాలి అని అంటున్నారని విమర్శించారు.ఆనాడు మార్పు కావాలనే తెలంగాణ సాధించుకున్నామన్న కేటీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక చెత్త పార్టీ అని, దిక్కుమాలిన పార్టీ అవసరమా అంటూ ప్రశ్నించారు.తెలంగాణలో కరెంటు లేదంటున్న కాంగ్రెస్ వాళ్లకు బంపర్ ఆఫర్ ఇస్తున్నానన్న మంత్రి, సిరిసిల్ల జిల్లాలో ఎక్కడికి వెళ్లినా కరెంటు తీగలు పట్టుకొని చూడండన్నారు. సిరిసిల్ల లో కొందరు నారాజుగా ఉన్నారని వారికి కూడా 24 గంటల పని కల్పిస్తానన్నారు.వర్కర్ టూ ఓనర్ పథకం పూర్తి అవుతుందని, ఆరు నెలల్లో యారన్, కాటన్ డిపో ఏర్పాటు చేసే భాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు.కులం మతం చూసి ఓటు వేస్తే మనం అనుకున్నట్టు సిరిసిల్ల తయారు అవుతుందా అని ప్రశ్నించిన కేటీఆర్ కులమతాలకు అతీతంగా సిరిసిల్ల నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి చేశానని వెల్లడించారు. 18 సంవత్సరాలు నిండిన కోడళ్ళు కు సౌభాగ్య లక్ష్మి పేరతో 3000 పెన్షన్ ఇస్తామని,ఫిబ్రవరిలో కొత్త రేషన్ కార్డులు పింఛన్లు ఇస్తామన్నారు. 2023 కటాఫ్ డేటు లేకుండా పిఎఫ్ ఉన్నవారి అందరికీ బీడీ కార్మిక పెన్షన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.పోడు భూముల సమస్య పరిష్కరించే బాధ్యత నాదే నన్న కేటీఆర్, మల్కపేట రిజర్వాయర్ నుంచి వీర్నపల్లి వరకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. సిరిసిల్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి సిరిసిల్లను వరద ముప్పు నుంచి కాపాడుతనని,ఇంద్రనగర్, బివై నగర్,పద్మనగర్, రాజీవ్ నగర్, లో గతంలో పట్టాలు మంజూరు చేసిన వారికి యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. సిరిసిల్లలో విలీన గ్రామాలలో సమస్యలు ఉన్నాయన్న ఆయన మున్సిపాలిటీలో ఉండాలనుకుంటే ఉండండి, లేదంటే తిరిగి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామన్నారు. ఇకనుండి వారానికి రెండు రోజులు సిరిసిల్లలో ఉండి ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తానని, ఒక సోదరుడుగా అండగా ఉంటానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 100% అక్షరాస్యత సాధించడమే లక్ష్యమన్న కేటీఆర్,గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేకమైన ప్యాకేజ్ ఏర్పాటు చేసి ఆదుకుంటామన్నారు.త్వరలోనే సిరిసిల్లకు యూనివర్సిటీ ఏర్పాటు చేస్తానని, సిరిసిల్లను దేశంలోనే నెంబర్ వన్ నిలబెడతానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష పార్టీలు రెండు పార్టీలు కూడా సన్నాసి పార్టీలేనన్న ఆయన అవి తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు.





# మార్పు రావాలి ...కాంగ్రెస్ కావాలి.

**- ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా...**

**- కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్**

సూర్య ఇల్లందకుంట::

బడుగు బలహీన వర్గాల ప్రజల జీవనస్థితి గతులు మారాలంటే కాంగ్రెస్ కావాలి ఇందిరమ్మ రాజ్యం రావాలి సమానత్వం పరిపాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుంది నిరుద్యోగుల జీవితాలు బాగుపడాలంటే చేతి గుర్తుకు ఓటేయండి బంగారు తెలంగాణ కావాలని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో అభివృద్ధి పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోసుకొని దాచుకొని అమాయక ప్రజలను అప్పుల పాలు చేసే ప్రభుత్వం మనకు అవసరమా..!!ఆలోచించండి మీరే ..? దళిత తాడిత పీడిత అనగారిన వర్గాల ప్రజలు బాగుపడాలంటే మరి ఇందిరమ్మ రాజ్యం రావాలి దళితుల కళ్ళల్లో వెలుగులు జిమ్మాలంటే తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ సురక్షిత పాలన కావాలి కన్నీళ్లు పెట్టని రైతు రాజ్యం రావాలంటే రాహుల్ గాంధీ నాయకత్వం కావాలి ఆనాడు నేడు దేశంలో ప్రతి వ్యక్తి సమానత్వంగా జీవించాలని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్ అన్నారు మాయా మాటలు చెప్పే పార్టీలను నమ్మవద్దని మాట తప్పని మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం గెలిపించాలని హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలని ప్రణవ్ కోరారు ఈ ప్రాంతం బిడ్డగా మచ్చలేని కుటుంబం నుంచి వ్యక్తిగా అన్ని వర్గాల ప్రజల కు అండగా నేనుంటా ప్రతి సమస్యలో మీకు తోడుగా నిలుస్తా మీ కుటుంబంలోని ఒక వ్యక్తిగా నా జీవితాంతం మీకు సేవ చేస్తా అని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పై నేను గెలిచిన తర్వాత తూచా తప్పకుండా అమలు చేస్తానని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దైవ సాక్షిగా ప్రమాణం చేసి చెప్పడంపై నియోజవర్గంలో అందరి మనసుల్లో గుసగుసలు మొదలుపెట్టారు 9 నర సంవత్సరాలలో కళ్ళముందు జరిగిన అనేక సమస్యలను గుర్తుకు తెచ్చుకొని ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని అభ్యర్థించారు.



## మద్యం షాపులకు సీలు వేసిన ఎక్సైజ్ అధికారులు

సూర్య జమ్మికుంట



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట పరిధిలోని మద్యం షాపులకు బార్ అండ్ రెస్టారెంట్లకు ఎక్సైజ్ అధికారులు సీలు వేశారు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం ఐదున్నర వరకు మద్యం షాపులు మూసి ఉంటాయని ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు జమ్మికుంట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 16 వైన్స్ మూడు బార్ అండ్ రెస్టారెంట్లకు సీల్ వేసినట్లు తెలిపారు

## ఎన్నికల చిత్రం



ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు హుజురాబాద్ పట్టణంలో టీ హెటల్ యజమానిని ఓట్లు అడుగుతూ తాను కూడా టీ చేసిన దృశ్యం

సూర్య, హుజురాబాద్

## రైతులకి మూడు గంటల కరెంట్ కావాలా,

# మూడు పంటలకు కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా

**- ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా మంత్రి కొప్పుల ఈశ్వర్**

సూర్య ఎండపల్లి

రైతులకు మూడు గంటల విద్యుత్ ఇచ్చే పార్టీ కావాలా మూడు పంటలు పండడానికి ఉచిత విద్యుత్ ఇచ్చే ప్రభుత్వం కావాలా ప్రజలే తేల్చుకోవాలనీ, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసిందనీ, రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి కొప్పుల ఈశ్వర్పే ర్కొన్నారు.ఎండపల్లి మండల కేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ గ్రామానికి రాగా మహిళలు మంగళ హరతులు, కోలాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూమహిళల సంక్షేమం గురించి చెప్పాలంటే,లక్ష మంది ఒంటరిమహిళలను గుర్తించి పింఛన్లు అందిస్తున్నం బీడి కార్మికులను గుర్తించి పింఛన్లు ఇస్తున్నం, మన రాష్ట్రంలోనే 7లక్షల మంది బీడి కార్మికులకు పింఛన్లు ఇస్తున్నం, కాన్పులకు ఖర్చు లేకుండా, ఇబ్బందులు పడకుండా ప్రభుత్వాసుపత్రుల్లో జరుగుతున్నం నూటికి 70%ఆపరేషన్లు చేసి కాన్పులు జరిగేవి, ఇప్పుడు కెసిఆర్ కిట్, అమ్మ ఒడి పథకాల ద్వారా ప్రభుత్వం ఆదుకుంటున్నది, ఆడబిడ్డ పుడితే



13వేలు,మగ పిల్లగాడు పుడితే 12వేలు ఇస్తున్న మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సున్నం బియ్యం అన్నం పెడుతున్న ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అన్నారు.ఇవన్నీ చేయడానికి చేతులు ఎందుకు రాలేదు కాంగ్రెస్ పార్టీకి దేశంలో వృద్ధులకు 3 వేల పింఛను, దివ్యాంగులు 4 వేల పింఛను ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనూతన రాష్ట్రం ఏర్పడిన 6 మాసాలో విద్యుత్ సమస్యను అధిగమి ంచి రైతులకు నాణ్యమైన 3 ఫేస్ విద్యుత్ 24 గంటల పాటు ఉచితంగా రైతులకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమెరికాలో తెలంగాణ రైతాంగానికి 24 గంటల కరెంటు అవసరం లేదు, మూడు గంటల కరెంటు సరిపోతుందని మాట్లాడం రైతాంగాన్ని అగాధం లోని నెట్టినట్లే, అందుకే రైతులు ఒక విషయాన్నిగుర్తుంచుకోవాలి, కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే 3 , గంటల కరెంటు కు ఒప్పుకున్నట్లే అన్నారు.రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తిచేసుకు ంటున్నామని, కాళేశ్వరం వంటి భారీ ఎత్తిపోతల పథకం నిర్మించామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రజా సంక్షేమ పథ కాలకు ఎలాంటి కోత విధించ లేదని కళ్యాణ లక్ష్మీ షాదీ ముభారక్ ఆసరా పెన్షన్లు, రైతు బంధు,రైతు భీమా వంటి పథకాలను దేశం లో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని మంత్రి తెలిపారు. ఈదళిత బంధు దళితు లకు బతుకు దెరువు చూపించే కార్యక్రమ మని అన్నారు. అవకాశం వేస్తే దళితుల జీవితం లోవెనుదిరుగకుండా తల ఎత్తి జీవించడం కోసమే ఈ దళిత బంధు కాంగ్రెస్ పార్టీ దేశం లో నాలుగు రాష్ట్రాల్లో ఉందని మరి ఎందుకు అక్కడ అమలు చేయాలేదో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మారం జగన్ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, చుక్క శంకర్రావు, సహకార సంఘం చైర్మన్ రామిరెడ్డి మైలు వరపు సతీష్ గాదం బాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.